# హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయండి

**-రాష్ట్ర గోరక్షదళ సభ్యులు గొంగుపల్లి రాఘవేందర్**

**చేవెళ్ళ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

ఈనెల 12వ తేదీన విశ్వహిందూ పరిషత్ బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో నిర్వహించే హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయాలని రాష్ట్ర గోరక్ష దళ సభ్యులు గొంగుపల్లి రాఘవేందర్ పిలుపు నిచ్చారు. మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో రాష్ట్ర గోరక్ష దళ సభ్యులు గొంగుపల్లి రాఘవేందర్ మాట్లాడుతూ హిందూ బంధువులందరు సంఘటితమై హనుమాన్ బ్రహ్మోత్సవాలను ఘనంగా చేయాలన్నారు. హిందువుల పట్ల జరుగుతున్న అరాచకాలను అరికట్టేందుకు సంఘటితంగా ఉండాలన్నారు. చేవెళ్లలో జరిగే శోభాయాత్రలో హిందువులు పెద్దత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్



వార్త

# యువత డ్రగ్స్‌కు బానిస కావద్దు

**-ఎస్సై సత ్యనారాయణ**

**కొడంగల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**

యువత డ్రగ్స్‌కు బానిసకావద్దని ఎస్సై జివి.సత్యనారాయణ అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల నిర్మూలన కార్యక్రమాన్ని కళాశాలలోని యాంటీడ్రగ్స్ కమిటీ కోఆర్డినేటర్ ఆర్. శ్రీనివాస్, కళాశాలప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక ఎస్సై మాట్లాడుతూ మత్తు పదార్థాలనుంచి యువత తమనుతాము, తమ కుటుంబాలను రక్షించుకోవాలని, మత్తుపదార్థాలవల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. ఈకార్యక్రమంలో ఐక్యూఎసి కోఆర్డినేటర్ టి.రామ్‌బాబు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆర్.శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రామాలయం వద్ద గరుడసేవ ఊరేగింపు

**-కొనసాగుతున్న శ్రీసీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు**



శ్రీసీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడసేవ ఊరేగింపు దృశ్యం

**శామీర్‌పేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**

దేవరయాంజాల్‌లోని రామాలయం వద్ద శ్రీసీతారాముల బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని గరుడసేవ ఊరేగింపుకార్యక్రమం ఘనంగాజరిగింది. మంగళవారం శామీర్‌పేటమండలం తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్‌లోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలనుపురస్కరించుకుని గరుడసేవ ఊరేగింపుకార్యక్రమం ఘనంగా కన్నులపండుగగా జరిగింది. ఈబ్రహ్మోత్సవాలు ఆలయచైర్మన్ పెండెం లక్ష్మీనారాయణ(నాని), ధర్మకర్తలు ఎ.భారతి, ఎన్. హరిగోపాల్, వి.మురళీగౌడ్, జి.హరికృష్ణ, బి.సంజీవరెడ్డి, టి.జగదీశ్‌గౌడ్, దేవాలయ అర్చకులు, మెంబర్,పూజారి కె.రాముల ఆధ్వర్యంలో ఘనంగాజరుగుతున్నాయి. దీనిలో మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఆర్టీఎ మెంబర్, తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వి.సునీతలక్ష్మి, మాజీసర్పంచ్ ఇ.శ్రీనివాస్, మున్సిపల్ బిజెపి అధ్యక్షులు పి.నర్సింహ్మారెడ్డి, పలువురు మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచులు, మాజీ కౌన్సిలర్లు, రామాలయ మాజీ చైర్మర్లు, మాజీ ఎంపిటిసిలు, మాజీ ధర్మకర్తలు, మాజీప్రజాప్రతినిధులు, వివిధపార్టీల నాయకులు, కార్యకర్తలు, భక్తులు, పలువురుపాల్గొని శ్రీసీతారామస్వామిని దర్శించుకుని గరుడసేవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# న్యాయవాదులు విధుల బహిష్కరణ




ఆమనగల్లులో విధులు బహిష్కరించిన న్యాయవాదులు

**ఆమనగల్లు. ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**

హైదరాబాదులో ప్రముఖ న్యాయవాది మహమ్మద్ ముజ్తబా అలీపై ఆదివారం జరిగిన దాడిని ఆమనగల్లు బార్ అసోషియేషన్ తీవ్రంగా ఖండించింది. దాడికినిరసనగా మంగళవారం న్యాయవాదులు విధులు బహిష్కరించి న్యాయవాదిపై జరిగినదాడిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈమేరకు బార్ అసోసియేషన్ అధ్యక్షులు అండేకార్ యాదిలాల్ ఆధ్వర్యంలో కోర్టువిధులను న్యాయవాదులు బహిష్కరించారు. రెండురోజులకింద హైదరాబాదులోని న్యాయవాదిపై దుండగులు విచక్షణా రహితంగా కత్తితో దాడిచేసి హత్యాయత్నానికి పాల్పడ్డారు. ప్రభుత్వం ఫాస్ట్ ట్రాక్ కోర్టు వెంటనే ఏర్పాటుచేసి విచారణ జరిపి నిందితులకు శిక్ష విధించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆమనగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు అండేకార్ యాదిలాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా మంగళవారం ఆమనగల్లు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు విధులను బహిష్కరిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈసందర్భంగా కోర్టు ఆవరణలో న్యాయవాదులంతా ప్లకార్డులతో నిరసన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా అధ్యక్షులు యాదిలాల్ మాట్లాడుతూ న్యాయవాదులపై దాడులు సరికావు అన్నారు. ప్రభుత్వం వెంటనే అడ్వకేట్స్ రక్షణచట్టాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్‌చేశారు. ఈకార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు మల్లేపల్లి జగన్, బండెల సుధాకర్‌రెడ్డి, అసోసియేషన్ ఉపాధ్యక్షులు రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి విజయ్ కుమార్, క్రీడ,సాంస్కృతిక కార్యదర్శి శేఖర్, కోశాధికారి కొప్పు కృష్ణ, గ్రంథాలయ కార్యదర్శి వస్పుల మల్లేష్, న్యాయవాదులు గణేష్, సంతోష్, మల్లేష్, దేవేందర్, శ్రీనివాస్, శిరీష్, సర్దార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణపై రాజకీయ పార్టీలతో సమావేశం




సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్

**కొడంగల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**

ఓటరుజాబితా సవరణ, ఇతర అంశాలపై వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులతో కొడంగల్ తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం తహసీల్దార్ విజయ్‌కుమార్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంత్సరాలు పూర్తిచేసుకున్న ప్రతి ఒక్కరూ ఓటుహక్కు పొందేలా అవగాహన కలి ్పంచాలని సూచించారు. అలాగే బిఎల్ఓలను నియమించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో డిటిలు అనిత, శ్రీనివాస్‌లతోపాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ముగిసిన వేంకటేశ్వరస్వామి వీధినాటకం

**యాచారం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**

యాచారం మండలపరిధిలోని తాడిపర్తిగ్రామంలో విద్యుత్‌శాఖలో పనిచేసే మద్దెల సత్యనారాయణ ఆధ్వర్యంలో వేంకటేశ్వరస్వామి వీధినాటకం నాలుగురోజులు ఘనంగా ఏర్పాటుచేశారు. ఈకార్యక్రమాన్ని వీధినాటకం ఉత్సవకమిటీ అధ్యక్షులు మద్దెల సత్యనారాయణ, కమిటీసభ్యులు దార దశరథ, జోగు సంజీవ, దారం నరసింహ, దార రాజు, దార రామనాథం కలిసి వీధినాటకం కార్యక్రమం జరిపించారు. చుట్టుపక్కల నుండి వివిధ గ్రామాలప్రజలు విచ్చేసి తిలకించారు. ప్రారంభోత్సవంలో గుర్రాల బండిపై వేంకటేశ్వరస్వామి వేషధారణలో సత్యనారాయణ మైమరిపించారు. ఊరే గింపుగా గొప్ప కార్యక్రమం చేపట్టారు. ఉద్యోగరీత్యా ఉంటూ సమాజంలో పేరుప్రఖ్యాతలు పొందుతూ, సమాజ అభివృద్ధిని కోరుతూ కళలను పోషించడంలో సత్యనారాయణపాత్ర పోషించడం అభినందనీయం అంటున్నారు. సత్యనారాయణ సమష్టిగా సమన్వయంతో కళాకారులను ప్రోత్సహిస్తూ తనవంతు కృషిగా ఖర్చుచేస్తూ వైభవంగా వీధినాటకాన్ని ఏర్పాటుచేశారు. కార్యక్రమానికి నందివనపర్తి, నానక్‌నగర్, మేడిపల్లి, కుర్మిద్ధ నజ్దిక్ సింగారం గ్రామాలనుండి బంధుమిత్రులు విచ్చేసి నాటకాన్ని తిలకించారు. మనప్రాచీన సంప్రదాయాలకు అద్దంపట్టేలా దేవాధిదేవతల ఆచారాలను గుర్తుచేస్తూ వైభవంగా కార్యక్రమం ఏర్పాటుచేశారు.

# అక్రమంగా మట్టి తవ్వకాల జోరు

**-పోలీసులకు ఫిర్యాదు చేసిన ఇరిగేషన్ అధికారులు**
**-ఇటాచ్‌తో మట్టిని తీసి లారీల్లో తరలింపు**

**శామీర్‌పేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**

లాల్‌గడిమలక్‌పేట్ కుడిచెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు జరుగుతున్నట్లు ఇరిగేషన్ అధికారులకు, జిల్లా సంబంధిత అధికారులకు స్థానికులు ఫిర్యాదులు చేయటంతో సందర్శించి తుర్కపల్లిలోని జీనోమ్‌వ్యాలీ పోలీసులకు వారు ఫిర్యాదుచేశారు. మంగళవారం ఈవిషయం వెలుగులోకి వచ్చింది. సోమవారంరాత్రి శామీర్‌పేటమండలంలోని లాల్‌గడిమలక్‌పేట్ కుడిచెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు జరుగుతున్నట్లు స్థానికులు గమనించి జిల్లా కలెక్టరేట్ అధికారులకు, ఇరిగేషన్ అధికారులకు సమాచారం అందించటంతో ఇరిగేషన్ అధికారులు సోమవారంరాత్రి సందర్శించి వాటిని పట్టుకుని గుర్తించి జీనోమ్‌వ్యాలీ పోలీసులకు ఫిర్యాదుచేసినట్లు తెలిపారు. అక్రమంగా మట్టి తరలిస్తున్న వాహనాలను ఇటాచ్‌ను, లారీలను గుర్తించి ఇరిగేషన్ ఎఇ ప్రశాంత్‌కుమార్, వర్క్ ఇన్స్‌పెక్టర్ వి.వాసుదేవ్, లాస్కర్ ఐఅండ్‌కడ్ కె.మల్లేశ్‌లు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కుడిచెరువు ఎఫ్‌టిఎల్ పరిధిలో అక్రమంగా మట్టి తవ్వకాలు కొన్నిరోజుల నుంచి కొనసాగిస్తున్నట్లు తెలుస్తుందని, అక్రమంగా మట్టిని తరలిస్తూ దర్జాగా డబ్బులు సంపాదిస్తున్నారని అన్నారు. అక్రమంగా మట్టిని తరలిస్తున్న వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవాలని, వాహనాలను సీజ్ చేయాలని స్థానికులు సంబంధిత అధికారులను కోరారు.



అక్రమమట్టితవ్వకాలు చేస్తుండగా పట్టుకున్న ఇరిగేషన్ అధికారులు

# బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

**-బిఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి**



జిల్లా పార్టీ నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

**చేవెళ్ళ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**

ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవసభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం బిఆర్ఎస్ రంగారెడ్డిజిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీనాయకుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ రంగారెడ్డిజిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఎల్కతుర్తిలో జరుగబోయే రజతోత్సవ సభ కార్యాక్రమానికి పెద్దయెత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. బిఆర్ఎస్‌పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించే రజతోత్సవ సభకు పెద్దయెత్తున జిల్లా నుండి ఎక్కువ సంఖ్యలో పాల్గొనే విధంగా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీమంత్రి పి. సబితారెడ్డి, ఎల్‌బినగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, రాష్ట్రనాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి, చేవెళ్ల మండలపార్టీ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, గంగిచెర్ల గోవర్ధన్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, భరత్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల ఆందోళన

**వికారాబాద్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ నాయకుల ఆగడాలను నిరసిస్తూ, జిల్లా ఎస్పీ కార్యాలయం ముందు కోటపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు, కరీంపూర్ గ్రామస్థులు మంగళవారం ఆందోళన చేపట్టారు. మండలంలోని కరీంపూర్ గ్రామంలో కాంగ్రెస్ నేతకు చెందిన కుటుంబ సభ్యులు గ్రామస్థులను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని, ఇదేమిటని ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారని బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. గ్రామానికిచెందిన దళిత మహిళలపై సైతం దాడులుచేశారని, ఏమైనా ప్రశ్నిస్తే తాము స్పీకర్ మనుషులమని బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. ఈవిషయమై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేసినా పట్టించు కోవడం లేదని కోటపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అనిల్ తెలిపారు. ఈవిషయమై వికారాబాద్ డిఎస్పీ స్పందిస్తూ, తగు విచారణచేసి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కరీంపూర్ గ్రామానికి చెందిన బాధిత మహిళలు, గ్రామస్థులు ఉన్నారు.



జిల్లా ఎస్పీ కార్యాలయంముందు ఆందోళనచేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

# బిజెపిపై కాంగ్రెస్ నేతల ధ్వజం

**-కాంగ్రెస్ నేతలు మహ్మద్ అలీఖాన్‌బాబర్, పి.రఘు**



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**షాద్‌నగర్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**

అధికధరలను సామాన్యలు, నిరుపేదల తలపై రుద్దుతూ భారతీయజనతాపార్టీ భారతజనద్రోహులపార్టీగా మారుతుందని కాంగ్రెస్ నాయకులు ధ్వజమెత్తారు. మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మన్ మహ్మద్ అలీఖాన్‌బాబర్, గిరిజన కోఆర్డినేటర్ పి.రఘు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిరుపేదల కోసం స్వచ్ఛభారత్ తీసుకువస్తామంటూ అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకులు ధరలు పెంచుతూ దగా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా 16వేలకోట్ల లీటర్ల ఇంధనాన్ని వాడడం జరుగు తుందని, ఈ ధరలపెంపు కారణంగా రూ.32వేల కోట్ల భారం ప్రజలపై పడుతుందని, ప్రపంచవ్యాప్తంగా క్రూడాయిల్ ధరలు తగ్గితే ఇక్కడమాత్రం ధరలు ఇష్టారాజ్యంగా పెంచడం సిగ్గుచేటన్నారు. 15నెలల కాలంలో 9సార్లు పెట్రోల్ ధరలు పెరగడం దారుణమని అన్నారు. తెలంగాణలో గ్యాస్‌ధరను రూ. 500లకే కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని, దీనివల్ల ప్రభుత్వంపై భారంపడితే ప్రజలపై పడినట్లు కాదా అని ప్రశ్నించారు. అదేవిధంగా సబ్సిడీకి అవకాశంలేని ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. సామాన్యప్రజలను ఇబ్బందిపెడితే సహించేదిలేదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, పట్టణపార్టీ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి అందె మోహన్, గంగనమోని సత్తయ్య, దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.

# చెరువులు, కుంటల సంరక్షణ చేపట్టాలి

**-మేడ్చల్ బిజెపి అధ్యక్షురాలు శైలజాహరినాథ్**

**మేడ్చల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**

మేడ్చల్‌లో చెరువులు, కుంటల పరిరక్షణ చేపట్టి కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మున్సిపల్ బిజెపి అధ్యక్షురాలు శైలజాహరినాథ్ అన్నారు. అటల్‌బిహారీ వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా చేపడుతున్న వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా చెరువులు, కుంటల పరిరక్షణ కార్యక్రమాన్ని మంగళవారం శైలజాహరినాథ్ ఆధ్వర్యంలో మేడ్చల్ పెద్దచెరువు సందర్శనకార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మురుగునీరు, కలుషిత జలాలు, ప్లాస్టిక్‌వ్యర్థాలు, కంపెనీలనుండి వెలువడే చెత్తాచెదారం చెరువుల్లోచేరడంతో అవి కలుషితమౌతున్నాయని ఆరోపించారు. అధికారులు పట్టించుకోకపోవడంతో చెరువులు పూర్తిగాకలుషితమై జలాలు పూర్తిగావిషతుల్యంగా మారి చేపలు చనిపోతున్నాయని, పశువులు అనారోగ్యం పాలవుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. చెరువుసమీప బోర్లనీరు కలుషితంగామారి మనుషులు రోగాలబారినపడుతున్నారని తెలిపారు. అధికారులు స్పందించి చెరువుల పరిరక్షణ చేపట్టాలని కోరారు. అనంతరం మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులుప్రభాకర్‌రెడ్డి, కిషన్‌రావు, ప్రేమ్‌దాస్, శ్రీకాంత్, శ్రీనివాస్‌గౌడ్, రాజు, వంశీధర్‌రెడ్డి, అవినాష్, కేశవరెడ్డి, మహేష్‌బాబు, రాజు, నర్సింగ్‌రావు, వెంకటేష్, పురుషోత్తం పాల్గొన్నారు.



మేడ్చల్ పెద్దచెరువును సందర్శించిన బిజెపి నాయకులు

# పెంచిన వంటగ్యాసు ధరలను తగ్గించాలి

**-మాజీ జడ్పిటిసి అనురాధపత్యానాయక్**



విలేకరులతో మాట్లాడుతున్న మాజీ జడ్పిటిసి అనురాధపత్యానాయక్

**ఆమనగల్లు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**

పెంచిన వంటగ్యాసు ధరలను కేంద్రప్రభుత్వం వెంటనే తగ్గించాలని ఆమనగల్లు మాజీ జడ్పిటిసి అనురాధపత్యానాయక్ డిమాండ్ చేశారు. పెరిగిన ధరలు పేద, మధ్య తరగతి ప్రజలపై ఆర్థిక భారం పడుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అచ్ఛేదిన్ అనే నినాదం చేసే బిజెపి ప్రభుత్వం కార్పొరేట్‌లకు రెడ్ కార్పెట్‌లు పరిచి సామాన్యులపై ఆర్థికభారం మోపడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. ఆమనగల్లు పట్టణంలో మంగళవారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పొనుగోటి అర్జున్‌రావు, పట్టణ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్‌తో కలిసి అనురాధ పత్యానాయక్ స్థానిక విలేకరుల సమావేశంలో కేంద్రంపెంచిన వంటగ్యాసుధరలపై అసంతృప్తి వ్యక్తంచేశారు. కేంద్రప్రభుత్వం బేటీ పడావో బేటీ బచావో అనుకుంటూ ముఖ్యంగా మహిళలు ఉపయోగించే వంటగ్యాస్ సిలిండర్‌పై 50 రూపాయలు పెంచి మహిళలను మోసం చేస్తుందని ఆరోపించారు. పెంచిన గ్యాసుధరలు తగ్గించాలని ఆమె డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ సోనా శ్రీనునాయక్, సీనియర్ నాయకులు, సయ్యద్‌ఖలీల్, గుత్తి బాలస్వామి, ఏనుముల రమేష్, మాజీవార్డ్ సాయిలు, శంకర్, మాజీ డైరెక్టర్ రమేష్‌నాయక్, వడ్డేమోని శివకుమార్, సైదులుగౌడ్, వరికుప్పల గణేష్, పరమేష్, వెంకటయ్య, జంతుక శివ, గణేష్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీరాముని జీవితం అందరికీ ఆదర్శం

**-వెలిజర్లలో ఘనంగా సీతారాముల రథోత్సవం**



రథయాత్రలో పాల్గొన్న గ్రామస్థులు

**షాద్‌నగర్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**

శ్రీరామనవమిని పురస్కరించుకొని ఫరూఖ్‌నగర్ మండలం వెలిజర్ల గ్రామంలో శ్రీసీతారామచంద్రస్వామి రథోత్సవాన్ని అంగరంగవైభవంగా నిర్వహించారు. గ్రామంలోని ముఖ్యమైన దారులగుండా భక్తిశ్రద్ధలతోసాగిన రథయాత్ర సందర్భంగా పలువురు ప్రసంగిస్తూ శ్రీరాముని ఆదర్శ జీవితం మనకు నైతికవిలువలు, ధైర్యం, ధర్మబద్ధత, క్రమశిక్షణ అనే గొప్ప మార్గాలను చూపిస్తుంది. సమాజంలో మానవత్వం, నియోజకవర్గ అభి వృద్ధి జరగాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు వాడ్యాల సుధాకర్‌రెడ్డి, కరణం రాములు, మాజీ ఉపసర్పంచ్‌లు వెంకటయ్య, ఈరమోని రాజు, కావలి జగన్, కావలి చిన్న నర్సింహులు, గ్రామనాయకులు కావలి నర్సింలు, అనిమి గణేష్ గౌడ్, ఆర్.బాబునాయక్, జాంగారి రవి, దొడ్డి శ్రీనివాస్, కటికెల తిరుపతి యాదవ్, జాంగారి జంగయ్య, అనిమి శివరాజుగౌడ్, దొడ్డి రవీందర్, మధుసూదన్‌రెడ్డి, మేక నరేందర్‌రెడ్డి, అనిమి బాలరాజుగౌడ్, దొడల వెంకటేష్‌యాదవ్, పోలేపల్లి విష్ణుగౌడ్, నవీన్‌బాబు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి

**శామీర్‌పేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**

తుర్కపల్లిగ్రామసమీపంలో లాల్‌గడిమలక్‌పేట్ ప్రాంతంలోని రాజీవ్‌రహదారిన జరిగిన రోడ్డుప్రమాదంలో ఇద్దరువిద్యార్థులు(యువకులు) మృతిచెందారు. మంగళవారం తెల్లవారుజామున శామీర్‌పేట మండలం తుర్కపల్లి జీనోమ్‌వ్యాలీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని లాల్‌గడిమలక్‌పేట్ ఫారెస్ట్ ఏరియా గెస్ట్ హౌజ్ వద్ద రాజీవ్‌రహదారిన రోడ్డుప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి సిద్దిపేట్ వైపునకు వెళ్తున్న డిసిఎం వ్యాన్, మురహరిపల్లి నుంచి శామీర్‌పేట వైపునకువెళ్తున్న టాటాసఫారికారు ఎదురుగావస్తూ డివైడర్ దాటి ఢీకొన్నాయని పోలీసులు తెలిపారు. దీంతో డిసిఎం వ్యాన్‌లో డ్రైవర్ పక్కన ఉన్న గల రాజు (18) విద్యార్థి వర్గల్‌కు చెందినవారు ఈ రోడ్డుప్రమాదంలో మృతిచెందినట్లు తెలిపారు. అదేవిధంగా టాటాసఫారి కారులో ఉన్నవ్యక్తి విద్యార్థి శ్రవణ్ (23) మురహరిపల్లి గ్రామానికిచెందిన వ్యక్తి కూడా ఈ రోడ్డుప్రమాదంలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. డిసిఎం డ్రైవర్‌కు, మరొకరికి కూడా తీవ్రగాయాలు కావటం, టాటాసఫారి కారులో ఉన్న ఐదుమంది గణేశ్, వంశీ, ప్రశాంత్‌రెడ్డి, విజయ్ బొమ్మరాసిపేట్ గ్రామవాసులు అని, ప్రవీణ్ మురహరి పల్లి గ్రామవాసులు అని అందరికీ తీవ్రగాయాలు అయినట్లు తెలిపారు. అందరి ని చికిత్స నిమిత్తం ఆర్‌విఎం హాస్పిటల్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. జీనోమ్‌వ్యాలీ పోలీసులు కేసు నమోదుచేసుకుని దర్యాప్తుచేస్తున్నారు. మృతి చెందిన శ్రవణ్, రాజుల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మేడ్చల్ హాస్పిటల్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. జీనోమ్‌వ్యాలీ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఈత కోసం వెళ్లి ఇద్దరు యువకులు మృతి

**శామీర్‌పేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**

శామీర్‌పేట పెద్దచెరువు వద్ద సరదాగా దావత్ చేసుకోవటానికి స్నేహితులతో కలిసి వచ్చిన వారిలో ఇద్దరు యువకులు వాగునీటిలో స్నానం చేయటానికి దిగి మృతిచెందారు. మంగళవారం ఉదయం శామీర్‌పేట పెద్దచెరువు వద్ద ఈ సంఘటన జరిగింది. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం కూకల్‌పట్టి ఆల్విన్ కాలనీ ఎల్లమ్మబండకు చెందిన పదిమంది స్నేహితులు జెప్టోలో డెలివరీ బాయ్స్‌గా పనిచేస్తున్నట్లు తెలిపారు. వీరికి సోమవారం సాయంత్రం జీతం రావటంతో మంగళవారం శామీర్‌పేట పెద్ద చెరువుకట్టమైసమ్మ ఆలయం వద్ద దావత్ చేసుకోవటానికి వచ్చినట్లు తెలిపారు. వీరు ఉదయం చెరువుకట్ట మైసమ్మ అమ్మవారిని దర్శించుకుని ఆ తరువాత చెరువుకట్ట వద్ద కాలువ వద్ద వంట చేసుకుని కొంతమంది మద్యం తాగినట్లు తెలిపారు. అయితే ప్రకాశ్, కృష్ణ అనే ఇద్దరువ్యక్తులు మద్యం సేవించలేదన్నారు. మధ్యాహ్నం అందాజుగా 3గంటల సమయంలో కృష్ణ(32), యశ్వంత్(24) ప్రవీణ్ సరదాగా ఈత కోసమని కాలువలో దిగినట్లు తెలిపారు. అలియాబాద్ కాలువ సైడ్ వాగు వద్దకు ఈతకోసం దిగారని ఇద్దరికీ ఈత రానందున కొంచెంలోపలికి వెళ్లగా ఇద్దరూ కొంతలోపలికివెళ్లి ఒకరిచేతిని మరొకరు పట్టుకుని నీటిలో మునిగి పోయినట్లు తెలిపారు. వెంటనే వాళ్ల స్నేహితులు అయిన ప్రవీణ్, విష్ణులు వారిని బయటకు తీయటానికి ప్రయత్నించి చివరకు బయటకు తేలియున్న యశ్వంత్‌ను మాత్రమే బయటకు తీశారని అన్నారు. అప్పటికే యశ్వంత్ మృతిచెందినట్లు పోలీసులు పేర్కొన్నారు. పోలీసులు గజ ఈతగాళ్లను రప్పించి వారి సహాయంతో కృష్ణను కాలువ వాగులో నుంచి బయటకు తీసినట్లు అప్పటికే మృతిచెందినట్లు వారు తెలిపారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



ప్రత్యేక ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

## దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:** దివ్యాంగులకు నిర్వహించే ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు కోరారు. ప్రతి నెల రెండవ శనివారం ప్రత్యేక ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల మొదటి శనివారం సెలవుకావడంతో మంగళవారం నిర్వహించడం జరిగిందని గుర్తుచేశారు. ప్రత్యేక ప్రజావాణిలో 23 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రంగా చర్చించి త్వరగా పరిష్కరించాలన్నారు. సదరం సర్టిఫికెట్, రెన్యూవల్‌కు సంబంధిత దివ్యాంగులకు ఫోన్‌చేసి సమాచారం అందించాలని సూచించారు. సదరం క్యాంపులో స్లాట్ బుకింగ్ కోసం మొబైల్ యాప్లో సిటిజన్ స్లాట్ బుకింగ్ సదుపాయం ఏర్పాటు చేయాలని చెప్పారు. నెలలో రెండుసార్లు సదరం స్లాట్ బుకింగ్, నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లో అదనపు కలెక్టర్ మాధురి, డిఆర్‌ఓ, సంక్షేమ అధికారి వైద్యారోగ్య శాఖ, డీఆర్డీఏ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోసాన్‌పల్లిలో జిల్లా అదనపు కలెక్టర్ పర్యటన



పోసాన్‌పల్లిలో పర్యటిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

**కొమురవెల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** మండలపరిధిలోని పోసాన్‌పల్లిలో మంగళవారం సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ పర్యటించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని, ల్యాబ్‌ను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులతో ముచ్చటించారు. ఆమె వెంట ఎంపిడిఓ శ్రీనివాస్‌వర్మ, తహసీల్దార్ దివ్య, హౌసింగ్ పిడి దామోదర్‌రావు, మిషన్ భగీరథ ఎఈ, ఎంఈవో, వైద్యాధి. కారి, పంచాయతీ కార్యదర్శి, ఐకెసి సిబ్బంది ఉన్నారు.

## టేక్మాల్ ఎంపిడివో కార్యాలయాన్ని జడ్‌పి సిఇవో ఆకస్మిక తనిఖీ



ఎంపిడిఓ కార్యాలయంలో అధికారులతో మాట్లాడుతున్న దృశ్యం

**టేక్మాల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** టేక్మాల్ మండల పరిషత్ కార్యాలయాన్ని మెదక్ జిల్లా సీఈవో ఎల్లయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నీటి ఎద్దడి రాకుండా నివారణ చర్యలు చేపట్టాలని ఎప్పటికప్పుడు గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎంపీడీవో విఠల్‌కు సూచించారు. వేసవికాలంలో నీటి వాడకం ఎక్కువ జరుగుతుందని నీటి సరఫరా జరగకపోవడంతో తలెత్తే ఇబ్బందులను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఇందులో జెడ్పి డిప్యూటీ సీఈఓ రంగచారి, పిఆర్‌ఎఈ వెంకట్, ఎంపీపీ 'సూపరిండెంట్ రఘునాథ్‌రావు, సిబ్బంది శ్రీనివాస్, మాధవ్‌చారి, హరిసింగ్. ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులున్నారు.

## చెక్ డ్యాం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

### కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేత

**బెజ్జంకి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గుండారం గ్రామంలోగల మత్తడి బండకుంటను అభివృద్ధిచేసి చెక్‌డ్యాం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మంగళవారం బిజెపి నాయకులు సాన వేణు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాన వేణు మాట్లాడుతూ గుండారం గ్రామంలో చెక్ డ్యాం ఏర్పాటు చేస్తే గ్రామ చుట్టూ పక్కల గల గ్రామాలైన రేగులపల్లి, చీలాపూర్, పెరుకబండ గ్రామాల్లో భూగర్భ జలాలు పెరిగి సాగుకు అనుకూలంగా ఉంటుందని ప్రస్తుతం ఉన్న రంగనాయక సాగర్ రిజర్వాయర్ నుంచి నీటి విడుదలకు తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కెనాల్ కాలువను శాశ్వతంగా ఉండేలా నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ విషయమై మంత్రి బండి సంజయ్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఆయన వెంటనాయకులు సొల్లు అజయ్, ఎలుక శ్రీశైలం, కంది రాజు, వడ్లకొండ నరేష్, దారం సతీష్‌రెడ్డి, బుర్ర వినీత్‌కుమార్ తదితరుల ఉన్నారు.



బండి సంజయ్‌కి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

# రాజ్యాంగ రక్షణకు ప్రతిఒక్కరు పాటుపడాలి

## పిసిసి ప్రధానకార్యదర్శి దారాసింగ్

**పెద్దేముల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** రాజ్యాంగ పరిరక్షణకు ప్రతిఒక్కరు పాటుపడాలని కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి దారాసింగ్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలపార్టీ అధ్యక్షుడు కొండపురం గోపాల్ ఆధ్వర్యంలో పెద్దేముల్ మండలకేంద్రంలో జైబాపు, జైభీమ్, జై సంవిధాన్ కార్యాక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దారాసింగ్ మాట్లాడుతూ రాజకీయం కోసం బిజెపి యాత్రను చేపట్టిందని, న్యాయ్ భారత్ జోడో యాత్ర ద్వారా రాహుల్‌గాంధి దేశ ఐక్యతను చాటిచెప్పారని అన్నారు. అబివృద్ధి, ప్రజా సంక్షేమం, సమసమాజమే కాంగ్రెస్‌పార్టీ లక్ష్యమని అన్నారు. జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళతామని అన్నారు. సుస్థిరపాలన అందించడం కాంగ్రెస్‌కే సాధ్యమని స్పష్టంచేశారు. ఈకార్యక్రమంలో టిపిసిసి మైనార్టీ కన్వీనర్ యండి.రియాజ్, డిఎల్‌డిఏ మాజీ చైర్మెన్ పి.నారాయన్‌రెడ్డి, తాండూరు ఏబ్లాక్ అధ్యక్షులు లొంక నర్సిములు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీన్‌కుమర్‌గుప్తా, యూత్ అధ్యక్షులు



మాట్లాడుతున్న ధారాసింగ్

బోయిని మహేష్, మాజీ కోఆప్షన్ సభ్యులు యండి, నసీర్, గ్రామకమిటీల అధ్యక్షులు డివై నర్సిములు, మైపూస్, జైపాల్‌రెడ్డి, యువ నాయకులు రుద్రారం మహిపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఉప్పరి మల్లేశం, కిరన్, కోహీర్ రవిశంకర్, వెంకట్‌రెడ్డి, డివై.నర్సిములు, ఆనంద చారీ, గోపాల్, శేఖర్, నయ్యుంబాబ, మాజీ యంపిటిసి విద్యాసాగర్ పాల్గొన్నారు.

## వార్డు అభివృద్ధికి అహర్నిశలు కృషి

### -కౌన్సిలర్ వీరమోని హేమదేవేందర్‌ముదిరాజ్

**కొత్తూర్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** హైటెన్షన్‌వైర్లకు గుడ్‌బై. కౌన్సిలర్ వీరమోని హేమదేవేందర్‌ముదిరాజ్ కృషికి ఫలితం. కొత్తూర్ మున్సిపాలిటీలోని 6వ వార్డు నివాసితులకు నిద్రలేకుండా చేసిన సమస్యకు ఎట్టకేలకు ముగింపు లభించింది. ఇళ్లపై నుంచి వెళ్లిన హైటెన్షన్ విద్యుత్‌వైర్లను తొలగించేందుకు, స్థానికకౌన్సిలర్ వీరమోని హేమదేవేందర్‌ముదిరాజ్ చేసిన నిరంతరకృషి ఫలించింది. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి, ఆయాప్రాంతాల్లో మరమ్మతులు చేపట్టారు. ఫలితంగా హైటెన్షన్‌వైర్లను తొలగించేప్రక్రియ ప్రారంభమై, నివాసితులకు ఎన్నోసంవత్సరాల తర్వాత ఊరటకలిగింది. ఇందుకు సంబంధించి కౌన్సిలర్ హేమదేవేందర్‌ముదిరాజ్ అహర్నిశలుచేసిన కృషిని అభినందించిన స్థానికులు, ఈనాయకత్వమే మాకుకావాలి అంటున్న కాలనీవాసులు. కౌన్సిలర్ మేడం నిజంగా ప్రజలసమస్యలను గమనించి, వాటిని పరిష్కరించేందుకు నిబద్ధతతో పనిచేస్తున్నాని స్థానికులు ఆనందోత్సాహలతో అభినందించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, విద్యుత్‌శాఖ అధికారులకు, కౌన్సిలర్ హేమదేవేందర్‌ముదిరాజ్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## పదవిలో లేకున్నా ప్రజాసేవ చేస్తా: పావని



సిసి రోడ్డు పనులను పరిశీలిస్తున్న మాజీ చైర్‌పర్సన్ పావనియాదవ్

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 10వ వార్డులో చేపడుతున్న సిమెంట్‌రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం ఆమె పరిశీలించారు. గతంలో మున్సిపల్ నుంచి రూ.10 లక్షల నిధులు కేటాయించగా అధికారులు సిసి రోడ్డు పనులను చేపట్టారు. ఇక్కడ సిసి రోడ్డు లేక వర్షాకాలంలో వరదనీరు నిండి ప్రజలకు ఇబ్బందికరంగా ఉండేదని సిసి రోడ్డు నిర్మాణంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారని తెలిపారు. పదవిలోలేకున్నా పట్టణప్రజల సమస్యలపరిష్కారానికి, అభివృద్ధికోసం ఎల్లప్పుడూ కృషిచేస్తామని పావని పేర్కొన్నారు. ఈసందర్భంగా స్థానికులు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులను శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్‌కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, మాజీవార్డు సభ్యులు బర్ల దేవేందర్, నాయకులు శశిధరణ్, నర్సింహ్మాచారీ, నామాల దేవానంద్, నర్సింగ్, సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## తండాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం..



సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**దుద్యాల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** తండాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం అని కొడంగల్ వ్యవసాయ మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మన్ ఆకారం వేణుగోపాల్, కాంగ్రెస్‌పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేర్గు వెంకటయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చెట్టుపల్లితండాలో రూ.5లక్షలతో నిర్మించే సిసి రోడ్ల ప నుల ు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహకారంతో మండలం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రతి గ్రామాల్లో, తండాలో సిసి రోడ్ల నిర్మాణంకు అధికసంఖ్యలో నిధులు విడుదల చేస్తున్నారని తెలిపారు. ఎన్‌ఆర్‌ఈజిఎస్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో రమేష్‌నాయక్, లోక్యానాయక్, శంకర్‌నాయక్, రతన్, నాజీనాయక్ పాల్గొన్నారు.

## ఘనంగా పదవీవిరమణ ఆత్మీయ అభినందన సభ

### -రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ జి.మధుసూదన్ రావుని అభినందించిన పలువురు నాయకులు, మిత్రులు



మధుసూధన్ సన్మానిస్తున్న నాయకులు, మిత్రులు

**తాండూరు టౌన్ ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** తెలంగాణ పోలీసు వ్యవస్థలో 34 సంవత్సరాల సుదీర్ఘమైన సేవలలో ఉండి నేడు పదవీవిరమణ చేసిన యాలాల్ మండల జుంటుపల్లి గ్రామానికి చెందిన జి.మధుసూదన్‌రావు అడిషనల్ ఎస్పీ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ నల్గొండలో గతనెల 31తేదీన పదవీవిరమణ చేశారు. అందుకు తాండూర్‌లో ఉన్న వారి మిత్రబృందం మధుసూదన్‌రావుకి పదవీవిరమణ ఆత్మీయ అభినందన సత్కారంపేరుతో శ్రీకన్వెన్షన్‌హాల్లో పదవీవిరమణ అభినందనసభ ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో తాండూర్‌కి చెందిన పార్టీ నాయకులతో పాటు బిసి సంఘం నాయకులు, యువకులు, మహిళలు, మధుసూదన్‌రావు చిన్ననాటి స్నేహితులు, ఆత్మీయులు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ వారు 34సంవత్సరాలుగా చేస్తున్నసేవలను కొనియాడారు. అదేవిధంగా మధుసూదన్‌రావు ఎస్సైస్థాయినుంచి జిల్లా అడిషనల్ ఎస్పీస్థాయివరకు ఎదగడం తాండూర్ యావత్తు గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో కర్ణం పురుషోత్తంరావు, డాక్టర్ సంపత్‌కుమార్, రాజుగౌడ్, పి. బసరాజ్ సర్దార్‌ఖాన్, బస్నప్ప, గౌరీ మంజుల, చంద్రశేఖర్ బీఎస్‌పి సిద్రాల శ్రీనివాస్, ప్రభాకర్‌గౌడ్, శ్రీనివాస్‌చారి, బంటారం భద్రేశ్వర్, సుదర్శన్‌గౌడ్, సిరిగిరిపేట్ సరూప, అన్నపూర్ణ, నరసయ్యగౌడ్, శరణు బసప్ప, సయ్యద్ సుకుర్, మల్లెపల్లి వెంకట్‌రెడ్డి, కోయర్ రాజు, శంకర్‌యాదవ్, బంటు మల్లప్ప, నితిన్, సోమని రాముముదిరాజ్, కురువ జగదీష్, శ్రీకాంత్‌ముదిరాజ్, బంటువేను వెంకటేశం, వారితోపాటు కార్యక్రమాన్ని నిర్వహించిన గౌతపూర్ రాజప్పగౌడ్, బిసి కన్వీనర్ రాజ్‌కుమార్, హిందీపండిట్ సుధాకర్, కృష్ణయ్య, హరిప్రసాద్‌గౌడ్, సిరిగిరిపేట్ రాజు, సుదర్శన్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

## తైబజారు పన్ను భారం

**రామాయంపేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా రామాయంపేట మండలం దామరచెరువు గ్రామం లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిని పరిశీలిం చారు. అనంతరం రామాయంపేట ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను పరిశీలించారు. ఎంపీడీవో కార్యా లయంలో హౌసింగ్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసిన కలెక్టర్, రాజీవ్ యువ వికాసం హెల్ప్‌డెస్క్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల, మోడల్ ఇంటి నిర్మాణ పనులపై ఆరా తీశారు. ఇంటి లోపల డిజైన్, సౌక ర్యాలపై అధికారులకు, సిబ్బందికి కీలక సూచనలు చేశారు. పనులను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంటి నిర్మాణంలో నాణ్యతకు ప్రాధా న్యత ఇవ్వాలని సూచించారు. ఇందిరమ్మ మోడల్ హౌసింగ్ పథకం ద్వారా పేదలకు మంచి గృహాలు అందించడమే లక్ష్యమని తెలిపారు. అనంతరం రామాయంపేటలో రాజీవ్ యువ వికాసం పథకం హెల్ప్ డెస్క్‌ను కలెక్టర్ సందర్శించారు. దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను అడిగితెలుసుకున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ యువతీయువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేస్తోం దని పేర్కొన్నారు. నిరుద్యోగులు స్వయం ఉపాధి యూనిట్లు నెలకొల్పుకొని, తమ ఆర్థికస్థితిని మెరుగుపరుచుకునేందుకు యువతకు సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తుందని యువత రాజీవ్ యువ వికాసం పథకం సద్వినియోగం చేసుకోవా లన్నారు. ఈకార్యక్రమంలో హౌసింగ్ పీడీ మాణిక్యం, హౌసింగ్ అధికారులు, సంబంధిత రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ ఆటలకు, బెట్టింగ్‌లకు బానిసలు కావద్దు

**దుబ్బాక ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** ప్రస్తుతసమాజంలో చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే తేలికగా డబ్బులు సంపాదించవచ్చనే అత్యాశతో ఎంతోమంది యువతీ,యువకులు ఆన్లైన్ గేమ్స్, వివిధ బెట్టింగ్‌యాప్లకు బానిసలై, జీవితాలనునాశనం చేసుకుంటున్నారని దుబ్బాక సీఐ పాలెపు శ్రీనివాస్ అన్నారు. దుబ్బాక సర్కిల్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇంట్లోనే ఉండి ఉద్యోగాలు చేస్తూ, వేలకువేలు సంపాదించవచ్చంటూ సామాజిక మాధ్యమాల్లో యువతి, యువకులు, గృహిణులు సైబర్ మోసాలకు గురవుతున్నారని, వాటి పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఇన్స్టంట్ లోన్‌యాప్ నిర్వాహకుల గేమ్స్, బెట్టింగ్ పాల్పడవద్దని తెలిపారు.



మోడీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

## పెంచిన వంట గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** అంతర్జాతీయ స్థాయిలో క్రూడాయిల్ ధరలు తగ్గినప్పటికీ దేశంలో బిజెపి ప్రభుత్వం పేద, మధ్య తరగతి సామాన్య ప్రజలపై భారం మోపడానికి వంటగ్యాస్ ధరలు పెంచడం సరికాదని సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. పెంచిన వంట గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలోని గాంధీ చౌరస్తాలో సిపిఐ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం చేసి మాట్లాడారు. పేదలపై భారం మోపే ప్రధాని మోడీ ప్రభుత్వానికి ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదన్నారు. వంట గ్యాస్‌పై రూ.50 పెంచి పేదలపై భారం మోపడం సిగ్గుచేటన్నారు. మోడీ సర్కారు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటీ వరకు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచడమే పనిగా పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడిదారులకు, బహుళజాతి సంస్థలకు లాభం చేకూర్చేలా మోడీ ప్రభుత్వా విధానాలు ఉన్నాయన్నారు. పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని లేదంటే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు లక్ష్మణ్, శంకర్, బన్సీలాల్, మల్లేశం, జనార్ధన్, చంద్రం, నరేష్, సంపత్, భిక్షపతి, రాజు, శ్రీను, నరసింహులు, ఐలయ్య, అనిరుద్ పాల్గొన్నారు.

## నిర్లక్ష్యానికి నిదర్శనం... ఈ కల్వర్టు నిర్మాణం



కల్వర్టు నిర్మాణానికి సిమెంటు వేసి నీళ్ళు పోయకుండా అలాగే ఉంచిన దృశ్యం

**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** పంచాయతీ అధికారుల పర్యవేక్షణ లోపం... కాంట్రాక్టర్ నిరక్ష ్యం మూలంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధి గవలపల్లి జంగరాయి గ్రామాల మధ్య ఏదుల పల్లి దారిలో రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారు. రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమైనప్పటికీ కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ నాణ్యత లేకుండా నిర్మాణ పనులు జరుపుతున్నారని స్థానికులు తెలిపారు. అనుమతి లేకుండా అసైన్డ్ భూమిలో మట్టిని తవ్వేసి రోడ్డు నిర్మాణ పనులకు వినియో గించాడు. అప్పుడు అధికారులు సదరు కాంట్రాక్టర్‌పై ఎలాంటి చర్యలు తీసు కోలేదని ఆరోపణలు ఉన్నాయి. నేడు కల్వర్టు నిర్మాణ పనుల్లో కూడా జాప్యం చేస్తున్నారు. కల్వర్టు నిర్మాణానికి సిమెంటు కంకర వేసి వారం గడిచినప్పటికీ ఒక్కసారి నీరు పట్టకుండా వదిలేశారు. ఇలా నిరక్ష ్యంగా రహదారి కల్వర్టు పనులు చేపడితే ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని వాహనదారులు స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడటం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## సంపన్నులకు, సామాన్యులకు ఒకే రకమైన భోజనం



లక్ష్మి శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేస్తున్న నర్సారెడ్డి

### -మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి

**గజ్వేల్, ఏప్రిల్ 8 (ప్రభాతవార్త):** సంపన్నులకు, సామాన్యులకు ఒకే రకమైన భోజనం అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభించారని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని కాంగ్రెస్ నాయకులు, మాజీ వార్డు మెంబర్ గుంటుకు లక్ష్మి శ్రీనివాస్ కుటుంబసభ్యులతో కలిసి సన్న బియ్యం భోజనం చేశారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన వారికి అందేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజా పాలన, సంక్షేమం, రైతు సంక్షేమంతో పాటు రాజీవ్ యువ వికాసం ఇంకా ఇతర పథకాలతో ప్రజాపాలన ప్రజల వద్దకు చేరువ అయ్యే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మొనగారి రాజు, సుఖేందర్‌రెడ్డి, గుంటుకు ఆంజనేయులు, మల్లేశం, మహేష్, భిక్షపతి, వూడెం సారిక శ్రీనివాస్‌రెడ్డి, బోస్, సమీర్, జంగం రమేష్‌గౌడ్, శివారెడ్డి, గాడిపల్లి శ్రీనివాస్, జాలిగామ కరుణాకర్‌రెడ్డి, చెప్యాల శేఖర్, దాతర్‌పల్లి లక్ష్మణ్, జహంగీర్, షాహిద్, జహీర్, జకీర్, అమరేందర్, పిట్ల నాగరాజు, మహిపాల్‌రెడ్డి, అజ్గర్, వెంకటేష్, సాయికుమార్, గిరిపల్లి లింగం, బాల్‌రాజ్‌గౌడ్, కొడకండ్ల బాలు, దప్పు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు

**గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 8 (ప్రభాతవార్త):** నకిలీ విత్తనాలు అమ్మినా, విత్తనాలు, ఎరువులు అధిక ధరలకు విక్రయించినా చర్యలు తప్పవని గజ్వేల్ ఏడిఏ బాబునాయక్ అన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని రైతు వేదికలో మండలంలోని ఎరువులు, విత్తనాల, పురుగుమందుల డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ బాబునాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్క డీలరు విధిగా లైసెన్స్ కలిగి వుండాలని, స్టాకు రిజిష్టరు తప్పనిసరిగా రాయాలని తెలిపారు. విత్తనాల, ఎరువుల ధరల పట్టిక షాపుల ముందర రైతులకు అందుబాటులో ఉంచాలని అన్నారు. రైతులు ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు కొనుగోలు చేస్తే తప్పకుండా రశీదు ఇవ్వాలని, రైతు సంతకాలు రశీదులో తీసుకోవాలన్నారు. కాలం చెల్లిన విత్తనాలు విక్రయిస్తే చట్ట ప్రకారం శిక్షించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏఓ నాగరాజు, ఏఈఓలు, డీలర్లు పాల్గొన్నారు.

# జోడిమెట్ల వెంకటాపూర్ రోడ్డుకు మరమ్మతులు చేపట్టండి



రోడ్డు క్రుంగిపోయి గుంత ఏర్పడి ప్రయాణికులకు ప్రాణసంకటంగా మారిన రోడ్డు దృశ్యం

**ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని జోడిమెట్ల నుండి వెంకటాపూర్, తెనుగుగూడెం గ్రామాలకు వెళ్లేరోడ్డులో మూసీనాలాపై రోడ్డు క్రుంగిపోయి గొయ్యి ఏర్పడి నెలలు గడుస్తున్నా సంబంధిత అధికారులు మరమ్మతు పనులు చేపట్టకపోవడంతో ప్రమాదకరంగా మారింది. జోడిమెట్ల నుండి వెంకటాపూర్, తెనుగుగూడెం గ్రామాల ప్రజలే కాకుండా వెంకటాపూర్‌లో నిర్మించిన దాదాపు 800 డబుల్ బెడ్రూం ఇళ్లల్లో నివాసం ఉండే దాదాపు మూడు వేలమంది ప్రజలు ఇదే రోడ్డులో రాత్రింబవళ్లు అనే తేడాలేకుండా రాకపోకలు సాగిస్తారు. కార్లు, ద్విచక్రవాహనదారులేకాకుండా వెంకటాపూర్ పరిధిలో నిర్మితమయ్యే విల్లాలకు విరివిగా సామగ్రితో ఉన్న లారీలు రాకపోకలుసాగిస్తాయి. మూసీనదిపై ఏర్పాటు అయిన చౌదరికత్వా కాలువ ఈప్రాంతంగుండా ప్రవహించడంతో వంతెనపై రోడ్డు క్రుంగిపోయింది. ఈరోడ్డులో వెంకటాపూర్‌వరకు గుంతలు ఏర్పడటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో రాకపోకలుసాగించే వాహనదారులకు తీవ్ర ప్రమాదకారిగా రోడ్డుమారింది. ఇకనైనా మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

# పెండింగ్ పనులు పూర్తి చేయాలి

**సంగారెడ్డి మున్సిపాలిటీ ఏప్రిల్ 8 ప్రభాతవార్త:** ప్రింటింగ్ పనులను త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. మంగళవారం సంగారెడ్డిలోని మహిళాప్రాంగణంలో నూతనం గా నిర్మించినటువంటి ప్రభుత్వవృద్ధాశ్రమం, బాలరక్షాబంధన్‌ను సందర్శిం చారు. వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఉండవలసినటువంటి మౌలిక సదు పాయాల గురించి అధికారులతో చర్చించారు. తదుపరి బాలరక్ష భవన్‌ను సందర్శించి ప్రతి రూమును పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లలితకుమారి, రెడ్‌క్రాస్ సొసైటీ సెక్రటరీ వనజారెడ్డి, డిఈ దీపక్, డీసీపీవో రత్నం, సతీష్, వెంకటేష్, మేనేజర్ సుగుణమ, ప్రసాద్, సఖి కల్పనా పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ పేదలకు మేలు

**సంగారెడ్డి బ్యూరో ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** మంగళవారం సంగారెడ్డిపట్టణంలోని 3వ వార్డులో మంగలి కిట్టు, స్వప్న ఇంట్లో కలెక్టర్ క్రాంతి కిట్టు కుటుంబ సభ్యులతో కలసి భోజనం చేశారు. కిట్టు కుటుంబ సభ్యులను కలెక్టర్ సన్న బియ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. సన్న బియ్యం పంపిణీతో మా కుటుంబం సంతోషంగా ఉందని కిట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో 846 రేషన్ షాపులకుగాను 3,78,728 రేషన్ కార్డులు ఉన్న లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ జిల్లాలో సమర్థవంతంగా అమలవుతుందని తెలిపారు. సన్న బియ్యం సరఫరా చేయడం వల్ల రుచికరమైన భోజనం చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నాణ్యత గల సన్న బియ్యం పంపిణీపై ప్రజల నుండి విశేష స్పందన లభి స్తుందని కలెక్టర్ తెలిపారు.